04-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - తమ మనసు రూపీ దర్పణంలో చూసుకోండి, లోపల ఏ భూతము అయితే లేదు కదా, భూతాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తూ ఉండండి"

ప్రశ్న:- తండ్రి మరియు పిల్లల మధ్యన, సంగమంలో ప్రపంచానికి పూర్తిగా అతీతమైన ఆచారం నడుస్తుంది, అది ఏమిటి?

జవాబు:- ప్రపంచంలో పిల్లలు తండ్రికి నమస్కరిస్తారు, కానీ ఇక్కడ తండ్రి పిల్లలకు నమస్కరిస్తారు. తండ్రి స్వయంగా అంటారు, మధురమైన పిల్లలూ, నేను మీ సేవలోకి వచ్చి ఉపస్థితమై ఉన్నాను, కావున పిల్లలైన మీరు నా కన్నా కూడా గొప్పవారు అయినట్లు. రెండవది, నేను నిరహంకారీ, నిరాకారీ తండ్రిని, కావున మొదట నేను నమస్కరిస్తాను. ఇది కూడా సంగమంలోని అతీతమైన ఆచారము.

ఓంశాంతి. వస్తూనే మొట్టమొదట తండ్రి పిల్లలకు నమస్కరించాలా లేక పిల్లలు తండ్రికి నమస్కరించాలా? (పిల్లలు తండ్రికి నమస్కరించాలి). కాదు. మొదట తండ్రి నమస్కరించాల్సి ఉంటుంది. సంగమయుగం యొక్క ఆచార-వ్యవహారాలు అన్నింటికన్నా అతీతమైనవి. తండ్రి స్వయంగా అంటారు, నేను అందరికీ తండ్రిని, మీ సేవలోకి వచ్చి ఉపస్థితమై ఉన్నాను, కావున తప్పకుండా పిల్లలే గొప్పవారు కదా. ప్రపంచంలోనైతే పిల్లలు తండ్రికి నమస్కరిస్తారు, ఇక్కడ తండ్రి పిల్లలకు నమస్కరిస్తారు. నిరాకారీ, నిరహంకారీ అని అంటూ ఉంటారు కూడా, కావున అది కూడా చూపించాల్సి ఉంటుంది కదా. వారైతే సన్యాసుల చరణాల వద్ద తల వంచుతారు, చరణాలను ముద్దు పెట్టుకుంటారు, ఏమీ అర్థం చేసుకోరు. తండ్రి అయితే రావడమే కల్పం తర్వాత, పిల్లలను కలుసుకునేందుకు వస్తారు. మీరు చాలా కాలం దూరమై తర్వాత కలిసిన పిల్లలు, అందుకే అంటారు, మధురమైన పిల్లలూ, మీరు అలసిపోయారు. ద్రౌపది కాళ్ళను వత్తారంటే, సేవకుడు అయినట్లు కదా. ''వందే మాతరం'' అని ఎవరు ఉచ్చరించారు? తండ్రి. మొత్తం సృష్టి యొక్క అనంతమైన సేవ కోసం తండ్రి వచ్చి ఉన్నారని పిల్లలు అర్థం చేసుకుంటారు. సృష్టిలో ఎంత చెత్త ఉంది, ఇది నరకము. కావున, నరకాన్ని స్వర్గంగా తయారుచేయడానికి తండ్రికి రావాల్సి ఉంటుంది. చాలా మనస్ఫూర్తిగా వస్తారు. నేను పిల్లల సేవ కోసం రావాలి అని తెలుసు. కల్ప-కల్పము సేవలో ఉపస్థితులయ్యారు. ఇక్కడ కూర్చునే అందరి సేవ జరుగుతుంది. అంతేకానీ, అందరి వద్దకు వెళ్ళాల్సి ఉంటుందని కాదు. మొత్తం సృష్టి యొక్క కళ్యాణకారీ దాత అయితే ఒక్కరే కదా. వారితో పోలిస్తే మనుష్యులెవ్వరూ సేవ చేయలేరు. వారిది అనంతమైన సేవ.

పాట:- మేలుకోండి ప్రేయసులారా మేలుకోండి... (జాగ్ సజనియా జాగ్...) ఎంత మంచి పాట. నవయుగము గురించి కూడా అర్థం చేయించాలి. యుగాలు కూడా భారతవాసుల కోసమే. సత్య-త్రేతాయుగాలు ఒకప్పుడు ఉండేవని వారు తర్వాత భారతవాసుల నుండి వింటారు, ఎందుకంటే వారు రావడమే ద్వాపరంలో వస్తారు. కావున, భారత్ ప్రాచీన ఖండంగా ఉండేదని, అందులో దేవతలు రాజ్యం చేసేవారని ఇతరుల ద్వారా వింటారు. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం ఉండేది, అది ఇప్పుడు లేదు. గీత, దేవీ-దేవతా ధర్మం యొక్క తల్లి-తండ్రి. మిగిలినవన్నీ తర్వాత వస్తాయి. కావున ఇది అన్ని ధర్మాలకు ప్రాచీనమైనది అయ్యింది. వాస్తవానికి ఒక్క గీతనే ముఖ్యమైనది, దానిని అందరూ నమ్మాలి. కానీ, ఎక్కడ నమ్ముతున్నారు. వారు తమ ధర్మ శాస్త్రాన్నే నమ్ముతారు. భగవంతుడు గీతను ఎప్పుడు ఉచ్చరించారు అనేది తెలియదు. గీత తండ్రి ద్వారా ఉచ్చరించబడినది. అందులో తండ్రికి బదులుగా కొడుకు పేరును వేసి కష్టతరం చేసారు, అందుకే, శివరాత్రి ఎప్పుడు జరుపుకోవాలి అనేది నిరూపణ అవ్వదు. శివజయంతి తర్వాత కృష్ణ జయంతి జరుగుతుంది. ఎప్పుడూ కూడా శ్రీ కృష్ణుని యజ్ఞము అని అనరు. రుద్ర జ్ఞాన యజ్ఞము అనే అంటూ ఉంటారు. దాని నుండే వినాశ జ్వాల ప్రజ్వలితమైంది, దానినైతే నిజంగా చూస్తున్నారు. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము మళ్ళీ స్థాపనవుతూ ఉంది, తర్వాత ఈ అనేక ధర్మాలు ఉండవు. ఎప్పుడైతే మిగిలిన ధర్మాలన్నీ ఉండవో, అప్పుడే కృష్ణుడు కూడా వస్తారు. మిగిలిన ఆత్మలన్నీ ముక్తిధామంలో ఉంటాయి. భగవంతుడినైతే అందరూ కలుసుకోవాల్సి ఉంటుంది కదా. అందరూ తండ్రికి సలామ్ చేస్తారు. తర్వాత, తండ్రి కూడా వచ్చి పిల్లలకు సలామ్ చేస్తారు. పిల్లలు మళ్ళీ తండ్రికి సలామ్ చేస్తారు. ఈ సమయంలో తండ్రి సాకారంలో వచ్చి ఉన్నారు. ఇక్కడైతే ఆత్మలందరూ తండ్రిని కలుసుకోలేరు, ఎందుకంటే కోట్లలో కొందరు మాత్రమే వస్తారు. మరి, భక్తులందరూ ఎప్పుడు మరియు ఎక్కడ కలుస్తారు? ఎక్కడ నుండైతే భగవంతుడి నుండి విడిపోయారో, అక్కడికే వెళ్ళి కలుస్తారు. భగవంతుని నివాసస్థానము ఉన్నదే పరంధామము. తండ్రి అంటారు, పిల్లలందరినీ దుఃఖం నుండి విముక్తులుగా చేసి పరంధామానికి తీసుకువెళ్తాను. ఈ

పని వారిదే. పతిత సృష్టిని పావనంగా చేయడానికి తండ్రి రావాల్సిందే. వారు హెవెన్లీ గాడ్ ఫాదర్ (స్వర్గ స్థాపన చేసే భగవంతుడు) కనుక తప్పకుండా స్వర్గాన్ని రచిస్తారు కదా. నరకం యొక్క స్థాపన రావణుడు, స్వర్గం యొక్క స్థాపన తండ్రి చేస్తారు. వీరి రైట్ పేరు శివ్, బిందువు. ఆత్మ కూడా బిందువే, భృకుటి మధ్యన ఇంత మాత్రమే ఉండగలదు. కావున ఆత్మ ఎలా ఉంటుందో, పరమాత్మ కూడా అలాగే ఉంటారు. కానీ అద్భుతమేమిటంటే, ఇంతటి చిన్న ఆత్మలో 84 జన్మల పాత్ర నిండి ఉంది. అది ఎప్పుడూ అరిగిపోదు. సదా నడుస్తూనే ఉంటుంది. ఎంత గుహ్యమైన విషయాలు.

ఇప్పుడు మనుష్యులు శాంతిని కోరుకుంటారు ఎందుకంటే అందరూ శాంతిలోకే వెళ్ళనున్నారు. సుఖము కాకిరెట్టతో సమానము అని అంటారు. ఇప్పుడు గీతలోనైతే ఉంది, రాజయోగంతో రాజులకే రాజులుగా అవ్వాలి అని, కావున ఎవరైతే సుఖాన్ని కాకిరెట్టతో సమానమని భావిస్తారో, వారికి రాజ్యాధికారం ఎలా లభిస్తుంది. ఇదైతే ప్రవృత్తి మార్గం యొక్క విషయము. గృహస్థ వ్యవహారంలో ఉంటూ మీరు కమల పుష్ప సమానంగా, పవిత్రంగా ఉండాలి. దానం ఇంటి నుండే మొదలవుతుంది. శివబాబా కూడా అంటారు, నేను ముందు వీరికి (సాకార బ్రహ్మకు) అర్థం చేయిస్తాను. శివబాబాకు ఇది చైతన్యమైన ఇల్లు. మొట్టమొదట వీరు (బ్రహ్మ) నేర్చుకుంటారు, తర్వాత వారి ద్వారా దత్తత తీసుకోబడిన పిల్లలు నంబరువారుగా నేర్చుకుంటున్నారు. ఇవి చాలా గుహ్యమైన విషయాలు. సద్గతిదాత, పతిత-పావనుడు స్వయంగా వచ్చి ఈ రహస్యాలన్నింటినీ అర్థం చేయిస్తారు. అంతేకానీ, అక్కడ ఉండి ప్రేరణ ఇస్తారని కాదు. వారైతే ఇక్కడకు వస్తారు. స్మృతిచిహ్నాలు కూడా ఉన్నాయి, శివుని మందిరాలు కూడా ఎన్నో ఉన్నాయి. నేను సాధారణ బ్రహ్మ తనువులోకి వస్తాను అని స్వయంగా అంటారు. స్వయంగా వీరికి వీరి జన్మల గురించి తెలియదు, ఇది ఒక్కరి విషయం కాదు. బ్రహ్మ ముఖవంశావళి అందరూ కూర్చుని ఉన్నారు, బ్రహ్మ ముఖం ద్వారా బ్రాహ్మణులైన మీరు రచించబడ్డారు. బ్రాహ్మణులైన మీకే అర్థం చేయిస్తారు. యజ్ఞం ఎల్లప్పుడూ బ్రాహ్మణుల ద్వారానే నడుస్తుంది. ఆ గీతను వినిపించేవారి వద్ద బ్రాహ్మణులైతే లేరు, కావున అది యజ్ఞమే కానట్లు. ఇదైతే అనంతమైన తండ్రి ద్వారా రచించబడిన చాలా పెద్ద భారీ యజ్ఞము. ఎప్పటి నుండి పెద్ద-పెద్ద వంటపాత్రలను ఉపయోగిస్తూ వచ్చారు. భండారా ఇప్పటి వరకూ నడుస్తూనే ఉంది. సమాప్తం ఎప్పుడు అవుతుంది? ఎప్పుడైతే మొత్తం రాజధాని స్థాపన అవుతుందో, అప్పుడు. తండ్రి అంటారు, మిమ్మల్ని తిరిగి ఇంటికి తీసుకువెళ్తాను, తర్వాత నంబరువారుగా పాత్రను అభినయించడానికి పంపిస్తాను. ఇలా ఇంకెవ్వరూ అనలేరు, నేను మీ పండాను (మార్గదర్శకుడను), మిమ్మల్ని నాతో పాటు తీసుకువెళ్తాను. పతిత మనుష్యులను పావనంగా చేసి తీసుకువెళ్తారు. తర్వాత తమ-తమ ధర్మాలను స్థాపన చేసే సమయంలో, పాత్రను అభినయించడానికి, ఆత్మలు రావడం మొదలుపెడతాయి. ఇప్పుడు అనేక ధర్మాలు ఉన్నాయి, కానీ ఒక్క ధర్మం లేదు. కావున గీత అన్ని శాస్త్రాలలో శిరోమణి ఎందుకంటే దాని ద్వారా అందరికీ గతి-సద్గతి జరుగుతుంది. భారతవాసులలో కూడా, ఏ ఆత్మలైతే మొట్టమొదట పరమాత్మ నుండి వేరు అయ్యారో, వారు జ్ఞానాన్ని తీసుకుంటారు. మొట్టమొదట వారు రావడం మొదలుపెడతారు, తర్వాత నంబరువారుగా అందరూ రావాల్సి ఉంటుంది. సతో, రజో, తమోలనైతే అందరూ దాటాలి. ఇప్పుడు కల్పం యొక్క ఆయువు పూర్తి అయ్యింది. ఆత్మలందరూ హాజరై ఉన్నారు. తండ్రి కూడా వచ్చేసారు. ప్రతి ఒక్కరూ తమ-తమ పాత్రను అభినయించాలి. నాటకంలో పాత్రధారులందరూ స్టేజిపైకి ఒకేసారి అయితే రారు. తమ సమయానికి వస్తారు. నంబరువారుగా ఎలా వస్తారు అనేది తండ్రి అర్థం చేయించారు. వర్ణాల రహస్యాన్ని కూడా అర్థం చేయించారు. పిలక అయితే బ్రాహ్మణులదే, కానీ బ్రాహ్మణులను కూడా రచించేవారు ఎవరు. శూద్రులైతే రచించరు. తర్వాత పిలకపైన బ్రాహ్మణుల తండ్రి అయిన బ్రహ్మ ఉన్నారు. మరియు బ్రహ్మ యొక్క తండ్రి శివబాబా. కావున మీరు శివ వంశీయులు, బ్రహ్మ ముఖవంశావళి. బ్రాహ్మణులైన మీరు మళ్ళీ దేవతలుగా అవుతారు. వర్ణాల లెక్కను అర్థం చేయించాలి. పిల్లలకు సలహా కూడా ఇవ్వడం జరుగుతుంది, అందరూ ఒకే విధమైన తెలివైనవారిగా అయితే లేరు. ఎవరైనా కొత్తవారి ఎదురుగా విద్వాంసులు, పండితులు వచ్చి వాదిస్తే, వారు అర్థం చేయించలేరు. అప్పుడు ఇలా చెప్పాలి, నేను కొత్త, మీరు ఫలానా సమయంలో రండి, అప్పుడు మా కన్నా పెద్ద అక్కయ్య మీకు అర్థం చేయిస్తారు, వారు నా కన్నా తెలివైనవారు. క్లాసులో నంబరువారుగా అయితే ఉంటారు. ఇందులో దేహాభిమానం రాకూడదు. లేదంటే గౌరవం పోతుంది. బి.కె.లైతే పూర్తిగా అర్థం చేయించలేరు అని అంటారు. దేహాభిమానాన్ని వదిలి, పెద్దవారి వైపు రిఫర్ చేయాలి. పైనున్న వారిని అడుగుతాను అని బాబా కూడా అంటారు కదా. మహారథులు, గుర్రంపై స్వారీ చేసేవారు, పాదచారులు (పదాతిదళము) ఉంటారు కదా. కొందరు సింహంపై కూడా స్వారీ చేస్తారు. సింహం అన్నింటికన్నా వేగంగా ఉంటుంది. అడవిలో ఒంటరిగా ఉంటుంది మరియు ఏనుగు సదా గుంపులో ఉంటుంది. ఒంటరిగా ఉంటే ఎవరైనా హతమార్చవచ్చు. శక్తులను కూడా సింహంపై స్వారీ చేస్తున్నట్లు చూపిస్తారు.

పిల్లలకు అర్థం చేయించారు - గీతా భగవంతుడు కృష్ణుడు అని అనడం రాంగ్. కృష్ణుని యొక్క శాస్త్రాలను అన్ని

ధర్మాలవారు ఒప్పుకోరు. ప్రాచీన దేవీ-దేవతా ధర్మాన్ని ఎవరు స్థాపన చేసారు అనేది నిరూపించి చెప్పాలి. వారిని గాడ్-గాడెస్ (భగవాన్-భగవతి) అని కూడా అంటారు. ఈశ్వరుడైతే పేరు. లక్ష్మీ-నారాయణులను భగవాన్-భగవతి అని అంటారు. వారు పాలనకు నిమిత్తులు. ఒకవేళ లక్ష్మీ-నారాయణులను భగవాన్-భగవతి అని అంటే, మరి మొదట విష్ణు-శంకరులను భగవంతుడు అని అనాలి. భగవంతుడు తప్ప గీతను ఎవ్వరూ చెప్పలేరని మీకు తెలుసు. గీత, భగవంతుని ముఖం ద్వారా వినిపించబడినది. ఇది శ్రీ-శ్రీ రుద్రుని యొక్క గీత, దీనిని ఇతరులెవ్వరూ తమ నోటితో వినిపించలేరు. గీత, శివబాబా నుండి తప్ప ఇతరులెవ్వరి నోటి నుండి వెలువడలేదు. గీత మాత, దాని రచయిత శివబాబా. వారు కూర్చుని నోటి ద్వారా అర్థం చేయిస్తారు. వారు జ్ఞానసాగరుడు కదా. కావున రచయితనే రచన యొక్క జ్ఞానాన్ని ఇస్తారు. అందుకే ఋషులు, మునులు కూడా, వారు అంతము లేనివారు, ఈశ్వరుని గతి-మార్గము ఈశ్వరునికే తెలుసు అని అంటారు. ఇప్పుడు ఈశ్వరుని మతమే శ్రీమతము, దాని ద్వారా సద్గతి లభిస్తుంది, అది సరైనది. గతితో పాటు సద్గతి అని రెండూ చెప్పాలి, ఎందుకంటే ఎప్పుడైతే భారత్ లో స్వర్గం ఉంటుందో, అప్పుడు ఇతర ధర్మాలవారు గతిలో ఉంటారు. భారతవాసులు సద్గతిలో అనగా జీవన్ముక్తిలో ఉంటారు. ఈ రహస్యాలు అన్నింటినీ బాబా అర్థం చేయిస్తారు, వీటిని ధారణ చేయాలి. వేద-శాస్త్రాలు మొదలైనవాటన్నింటి ద్వారా ఈశ్వరుని యొక్క మార్గం లభిస్తుంది అని భక్తి మార్గం వారంటారు, కానీ అలా కాదు. ఇదేమైనా సిమ్లా పర్వతమా, ఎక్కడ నుండి వెళ్ళినా చేరుకోవడానికి. ఇక్కడైతే ప్రియుడికి ప్రేయసుల వద్దకు రావాల్సి ఉంటుంది. స్వర్గానికి యజమానులుగా చేయడానికి ప్రేయసులను అలంకరించాల్సి ఉంటుంది. అందరూ మహారాజ-మహారాణిగా అవ్వాలని కోరుకుంటారు కానీ బాబా అంటారు, మొదట మీ ముఖాన్ని అయితే చూసుకోండి. నారదుని విషయం కూడా ఇప్పటిదే. వారికి లక్ష్మిని వరించాలని మనసు కలిగింది, అప్పుడు, మీ ముఖాన్ని చూసుకోండి అని వారికి చెప్పారు. తమ మనసు రూపీ దర్పణాన్ని చూసుకోండి అని బాబా కూడా అంటారు. కామం యొక్క భూతమైతే రావడం లేదు కదా? చెక్ చేసుకుంటూ ఉండండి మరియు భూతాలను తొలగించే ప్రయత్నం చేస్తూ ఉండండి. అన్ని యుక్తులనైతే బాబా చెప్తూ ఉంటారు. మనసులో సంకల్పాలైతే చాలా వస్తాయి, కర్మలలోకి రాకూడదు. బాబా మంచి కర్మలు నేర్పిస్తారు కదా. కర్మ-అకర్మ-వికర్మల గతి యొక్క జ్ఞానం కూడా గీతలో ఉంది, ఇతరులెవ్వరికీ తెలియదు. వికర్మలు చేయించేది మాయ, అది సత్యయుగంలో ఉండదు. ఇప్పుడు శ్రీమతంపై నడవడం ద్వారానే మీరు స్వర్గంలోకి వెళ్ళగలరు. ఇది ఏ మనుష్యుల మతము కాదు. తండ్రి శ్రీమతం ద్వారా స్వర్గం తయారవుతుంది. ఇతరుల మతం ద్వారా స్వర్గవాసులుగా అవ్వలేరు, ఇంకా భ్రష్టులుగా అవుతూ ఉంటారు.

పిల్లలైన మీకైతే తెలుసు, ఇప్పుడు ఏక ధర్మ స్థాపన జరుగుతూ ఉంది. మీరు యోగబలంతో, గుప్త వేషంలో తమ రాజ్యాన్ని స్థాపన చేస్తున్నారు. చేతులలో ఆయుధాలు మొదలైనవైతే ఏమీ లేవు. జ్ఞానం యొక్క విల్లు మరియు బాణం మొదలైనవి ఉన్నాయి. కానీ వారు స్థూలంగా చూపించేసారు. ఇవన్నీ గుప్తమైన శక్తులు. శక్తులకు చూడండి, ఎంత పూజ జరుగుతుంది. 10-20 భుజాలు కలవారైతే ఎవరూ లేరు. అందరికీ రెండు భుజాలు ఉంటాయి. మనుష్య సృష్టిలో 8-10 భుజాలు కలవారు ఎవరూ ఉండరు. సూక్ష్మవతనంలో విష్ణువుకు 4 భుజాలు చూపిస్తారు, అది కూడా అర్థ సహితంగా ఉంది. బీజాన్ని తెలుసుకోవడంతో, మొత్తం వృక్షం యొక్క జ్ఞానం వచ్చేస్తుంది.

అచ్ఛా - జ్ఞానం యొక్క ఖజానా అయితే పిల్లలకు లభిస్తూ ఉంటుంది, మళ్ళీ నోటిని తీపి చేసేందుకు పిల్లలకు టోలీని తినిపిస్తారు. శివబాబా స్వయం తినరు. అంతా పిల్లల కోసమే ఉంది. రాజ్యం కూడా పిల్లల కోసమే. లక్ష్మీ-నారాయణులు కూడా తప్పకుండా తమ పిల్లలకు ఇస్తారు. అందరికీ అయితే పంచి పెట్టరు, ఈ తండ్రి పిల్లలందరికీ ఇస్తారు. అక్కడ ప్రజలు కూడా, మేము స్వర్గానికి యజమానులము అని అంటారు. సుఖమైతే ప్రజలకు కూడా ఉంది. దుఃఖం యొక్క పేరు కూడా లేదు. ఇకపోతే, నంబరువారుగా అయితే ఉండనే ఉంటారు. అక్కడైతే బంగారం కూడా అపారంగా ఉంటుంది. ఇక్కడైతే గనులన్నీ ఖాళీ అయిపోయాయి. కొందరి ధనం మట్టిలో కలిసిపోతుంది, కొందరిది ప్రభుత్వం తీసుకుంటుంది... అని గాయనం కూడా ఉంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు నమస్తే. మాతలకు వందే మాతరం. పిల్లలకు ప్రియస్మృతులు మరియు అందరికీ గుడ్ మార్నింగ్. ఇప్పుడు రాత్రి పూర్తి అవుతుంది, గుడ్ మార్నింగ్ వస్తుంది. బ్రహ్మాకుమార-కుమారీల కోసం కొత్త యుగం వస్తూ ఉంది. అచ్ఛా. ఓం శాంతి.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. దేహాభిమానాన్ని విడిచిపెట్టి, తమ కన్నా పెద్దవారిని ముందుంచాలి. ఎవరైనా వాదించినట్లయితే, పెద్దవారి వైపు రిఫర్ చేయాలి. గౌరవం పోగొట్టకూడదు.

2. దానం ఇంటి నుండి మొదలవుతుంది. ముందుగా పరివారం యొక్క కళ్యాణం చేయాలి, గృహస్థ వ్యవహారంలో ఉంటూ కమల పుష్ప సమానంగా పవిత్రంగా అవ్వాలి.

వరదానము:- దేహ-అహంకారం మరియు అభిమానం యొక్క సూక్ష్మ అంశాన్ని కూడా త్యాగం చేసే ఆకారీ సో నిరాకారీ భవ

చాలా మందికి స్థూల రూపంలో దేహం యొక్క ఆకారం పట్ల ఆకర్షణ లేక అభిమానం లేదు, కానీ దేహ సంబంధం పరంగా - తమ సంస్కారాలు విశేషమైనవి ఉంటాయి, బుద్ధి విశేషమైనది ఉంటుంది, గుణాలు విశేషమైనవి ఉంటాయి, కళలు విశేషమైనవి ఉంటాయి, ఏదైనా శక్తి విశేషమైనది ఉంటుంది - వీటి యొక్క అభిమానం అనగా అహంకారం, నషా, ఆవేశం - ఇది సూక్ష్మ దేహాభిమానము. కావున ఈ అభిమానం ఎప్పుడూ కూడా ఆకారీ ఫరిశ్తాగా లేక నిరాకారిగా అవ్వనివ్వదు, అందుకే దీని అంశ మాత్రాన్ని కూడా త్యాగం చేయండి, అప్పుడు సహజంగానే ఆకారీ సో నిరాకారిగా అవ్వగలరు.

స్లోగన్:- సమయానికి సహయోగులుగా అవ్వండి, అప్పుడు పదమాల రెట్ల రిటర్న్ లభిస్తుంది.